epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 99 | 26-06-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




TELANGANA RISING
CURE - PURE - RARE

# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు



కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు.

రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిండం విశేషం. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు.



2 లో..

రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు

మూడు రాష్ట్రాల సిఎంలు కలిసి ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్

ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్



2 లో..

## జల వివాదాలను పరిష్కరించుకుందాం

పంచాయితీలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి

మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి

కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి

తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి

మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది.

## వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు



2 లో..

39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు

నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు

ప్రాథమిక సమాచారం మేరకు 32 మంది మృతి

దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్

## వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

సాయం అందిస్తామని ప్రకటన

సాయం కోసం సిద్దంగా ఉన్నామన్న ట్రంప్

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు.



2

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం


2

అభివృద్దిని ఓర్వలేకపోతున్న బావాబామ్మర్దులు

ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు.



2

## పశ్చిమాసియాలో నెలకొంటున్న శాంతి

ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్లో సానుకూల పరిస్థితి

72.28 డాలర్లకు పడిపోయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర

బంగారం ధరలు కూడా భారీగా తగ్గుతున్నట్లు అంచనా

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

కాంగ్రెస్ క్యాడర్ బూత్ విడిచి వెళ్లవద్దు

ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,

సర్‌పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సర్ క్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ఈపక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోలతో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. సర్ జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే సర్ పక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు.

# వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

**39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు**

**నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు**

**ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి**

**దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు**

**అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్**

కారకాస్, అక్షరకలం ప్రతినిధి

వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది. మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది.



అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి. వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు.ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

**సాయం అందిస్తామని ప్రకటన**

**సాయం కోసం సిద్దంగా ఉన్నామన్న ట్రంప్**

న్యూఢిల్లీ,

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. ఈ విపత్తు సమయంలో ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం సాచాయి. వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.



# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

**రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు**

**మూడు రాష్ట్రాల సిఎంలు కలసి ప్రారంభం**

**కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్**

**ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్**

బళ్లారి, అక్షరకలం ప్రతినిధి

కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు.






రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పీల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిండం విశేషం. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.

## జల వివాదాలను పరిష్కరించుకుందాం

**పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం**

**తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి**

**మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి**

**కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి**

**తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి**

**మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం. దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించక పోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

**అభివృద్దిని ఓర్వలేకపోతున్న బావాబామ్మర్దులు**

**ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు



కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# పశ్చిమాసియాలో నెలకొంటున్న శాంతి

**ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్లో సానుకూల పరిస్థితి**

**72.28 డాలర్లకు పడిపోయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర**

**బంగారం ధరలు కూడా భారీగా తగ్గుతున్నట్లు అంచనా**

న్యూఢిల్లీ,

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలు వేగవంతం అవుతున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో గత కొన్ని రోజులుగా చమురు ధరలు భారీగా దిగొస్తున్నాయి. తాజాగా బ్రెంట్ క్రూడ్ ధర అమెరికా–ఇరాన్ యుద్ధం ముందు స్థితికి పడిపోవడం ఊరటనిస్తోంది. గురువారం ఉదయం బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.28 డాలర్లకు పడిపోయింది. క్రితం సెషన్‌తో పోలిస్తే దీని ధర 4శాతం మేర తగ్గడం గమనార్హం. ఇక, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడాయిల్ ధర 1.69శాతం తగ్గి బ్యారెల్‌కు 69.15 డాలర్లు పలికింది. ఇటీవలి కాలంలో దీని ధర 70 డాలర్ల దిగువకు చేరడం ఇదే తొలిసారి. గడిచిన 24 గంటల్లో హర్మూజ్ జలసంధి మీదుగా కనీసం 2 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా అయినట్లు అమెరికా ఇంధన మంత్రిత్వశాఖ వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లోనే ఈ జలమార్గంలో చమురు రవాణా యుద్ధం మునుపటి స్థాయికి పెరుగుతుందని అంచనా వేసింది. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి. అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3996 డాలర్లకు చేరింది. వెండి (ధర 57.35 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. దీంతో హైదరాబాద్ విపణిలో గురువారం ఉదయం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1.44లక్షలు పలికింది. కిలో వెండి ధర రూ.2.22లక్షలకు దిగొచ్చింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్ ధర 1.41లక్షలు (10 గ్రాములకు), వెండి ఫ్యూచర్ ధర రూ.2.13లక్షలుగా (కిలోకు) ట్రేడ్ అవుతోంది. మరోవైపు, దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కూడా గురువారం లాభాల్లో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలకు తోడు.. దేశీయంగా బ్యాంకింగ్, స్థిరాస్తి రంగ సూచీల్లో కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలిచాయి. దీంతో ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 511.62 పాయింట్లు పెరిగి 77,502 వద్ద, నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,172 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 22 పైసలు పెరిగి 94.33 వద్ద కొనసాగుతోంది.

# తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు....

- డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్....
- వ్యసనాలకు బానిసైతే భవిష్యత్ అంధకారమే...
- డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం....
- మంబోజి పల్లి గీత హైస్కూల్‌లో డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....

మెదక్ /కొల్చారం జూన్ 25(అక్షర కలం):-

తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడితే జీవితాన్నే కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విద్యార్థులను హెచ్చరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్--మిషన్ పరివర్తన్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మెదక్ మండలం మాబోజిపల్లి గీత హైస్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తును నిర్దేశిస్తుందని, తాత్కాలిక ఆనందం, చెడు స్నేహాలు, ఆసక్తి కోసం మత్తు




పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ప్రస్తుతం కొందరు యువత డ్రగ్స్‌తో పాటు పెట్రోల్ వాసన పీల్చడం, వైట్నర్, నెయిల్ పాలిష్ వంటి రసాయన పదార్థాలను దుర్వినియోగం చేస్తూ కొత్త రకాల వ్యసనాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అలవాట్లు మెదడు, గుండె, ఊపిరితిత్తులు తదితర కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కొందరు మహిళలు కల్లు వంటి మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల గర్భిణులు, శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. వ్యసనాలకు గురైన వారిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు సహకరించాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తులు సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కోల్పోయి చట్టవిరుద్ధ కార్యకలాపాల వైపు మళ్లే ప్రమాదం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో జరిగిన కొన్ని సంచలనాత్మక నేరాల ఉదాహరణలతో మత్తు పదార్థాల దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగం లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మద్దతుగా నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ), డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌వో), జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, గీత హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,25)

మరికల్ మండల కేంద్రంలో గురువారం ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు అధికారులు చైతన్య పరీక్ష విధంగా సంబంధించిన పాంప్లెంట్ ప్రదర్శిస్తూ, ఓటర్ల లో చైతన్యం, పరిజ్ఞానం పెంచేందుకు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మరణించిన వారి, అనర్హుల ఓట్లను తొలగించి ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎ,లు బిఎల్ఓ, లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించాలి....
## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



మెదక్/ కొల్చారం జూన్25(అక్షర కలం):-

అంగన్వాడీలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండలంలోని అచ్చంపేట్ అంగన్వాడి కేంద్రాన్ని ఆర్డీవో తాహసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం బలవర్ధకమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. తక్కువ బరువు ,ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సర్‌లో తప్పక పాల్గొనండి

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు

కంది మండలం ఏద్దుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సార్ ఎన్యూమరేషన్ ఫారంల డిస్ట్రిబ్యూషన్ లో పాల్గొన్న కౌన్సిలర్ టి కె చంద్ర శేఖర్, బిఎల్ఓ వెంకట నర్సమ్మ

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈ సందర్భంగా 30 వ వార్డ్ కౌన్సిలర్ టి కె చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు అవసరమైన వారు సంబంధిత వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను ధృవీకరించి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.



## ఆర్డీఎస్ పై కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు ఆపాలి సిపిఎం డిమాండ్

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి




రాజోలి బండ డైవర్షన్ స్కీం ర్ డిఎస్ పై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టును వెంటనే ఆపాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ.....ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు రావలసిన 15.9 టిఎంసిల నికర జలాలు ఏనాడు రాలేదని,అలంపూర్ నియోజకవర్గంలోని గ్రామాలకు 87,500 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా 25 వేల ఎకరాలకు మించి నీరు అందడం లేదని అలాంటి పరిస్థితులలో మళ్లీ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నీటిని మళ్లించేందుకు ప్రాజెక్టులు కట్టడం వల్ల పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం సరైంది కాదని వెంటనే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒప్పందం ప్రకారం అందాల్సిన నీటి వాటా అందకపోవడం, ఆర్డీఎస్ కాల్వ ఆధునీకరణ పనులు జరగకపోవడం వల్ల వేల ఎకరాల భూములు బీడుగా మారాయని అలంపూర్ నియోజకవర్గంలోని రైతులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని అక్రమ ప్రాజెక్టులను ఆపాలని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గానికి అందాల్సిన నీటి వాటా మొత్తం అందే విధంగా కృషి చేయాలని ఆర్డీఎస్ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తో పాటు జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ, జి, రాజు,ఉప్పేరు నరసింహ ఉన్నారు.

## నల్లకుంట స్మశాన స్థలాన్ని పరిరక్షించాలి -- బీఆర్ఎస్ ఇంచార్జికి వినతిపత్రం

గద్వాల, అక్షర కలం ప్రతినిధి



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, ఆ స్థలాన్ని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వడ్డెర సేవా సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. బుధవారం గద్వాలలోని ఆయన నివాసంలో వడ్డెర సేవా సంఘం అధ్యక్షుడు కె. గోపాల్ ఆధ్వర్యంలో సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నల్లకుంట లోని స్మశాన వాటిక స్థలంలో అన్యంగా మట్టి బాట వేశారు, అన్యాక్రాంతానికి గురవుతోందని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ స్థలాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన బాసు హనుమంతు నాయుడు సమస్యను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సేవా సంఘం సభ్యులు నాగరాజు , రాధాకృష్ణ, గోవింద్, గట్టు నరసింహులు, కృష్ణ , కె నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ నాయకుడు నితిన్ నబీన్,

ముఖ్య అతిథిగా ఏవిఎన్ రెడ్డి,

వనపర్తి జూన్ 25 ప్రతినిధి అక్షర కలం వై రమేష్



వనపర్తి జిల్లా కేంద్రం నాగవరంలో నిర్మించిన భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ఆధునిక హంగులతో సిద్ధం చేయగా, ఈ నెల 28వ తేదీన ఘనంగా ప్రారంభించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ నాయకుడు నితిన్ నబీన్, వర్చువల్ విధానంలో ప్రారంభించనుండగా, ముఖ్య అతిథిగా ఏవిఎన్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు, జాతీయవాదులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ పిలుపు నిచ్చారు. నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణ మరియు పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి మాజీ రాష్ట్ర నాయకులు ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ అధికార ప్రతినిధి నక్క మహేష్ కొండోజ్ గోపీనాథ్ ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ మ్యాపింగ్ చేసుకోవాలి.---- ఇల్లందు ఎమ్మార్వో కాసిం.

అక్షర కలం / భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

ఇల్లందు ఎమ్మార్వో కాసిం విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ సర్పంచ్ లు చాందావత్ రమేష్ బాబు, ధనసరి స్రవంతి ఆధ్వర్యంలో గురువారం స్థానిక బిల్వలు, బిఎల్ఏలు ఓటరు నమోదు ప్రక్రియను సర్ మొదలు పెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఇల్లందు తహసిల్దార్ కాసిం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు, బిఎల్ఏలతో, బిఎల్వోలు సమన్వయం చేసుకొని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటుని మ్యాపింగ్ చేసుకొని నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు బిఎల్ ఏ సహకారంతో దరఖాస్తులను ఫిలప్ చేసి అందించాలని కోరారు. పోలిగ్ బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే కి వస్తున్నారు కాబట్టి మీ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ ఓ లు,బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ఆరు లక్షలు వసూలు న్యాయం చేసి డబ్బులిప్పించాలని బాధితుల వేడుకోలు

అక్షర కలం/ ఖమ్మం నగరం :

ఖమ్మం:అబ్రాడ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆరు లక్షల వరకు వసూలు చేసి, ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరిస్తున్న సలీం అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని బాధితుడు సోందుమియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోందుమియా మాట్లాడుతూ ఖమ్మం దానవాయిగూడెంకు చెందిన ఇమామ్ కొడుకు సలీం కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నాడని, తమకు తెలిసిన ఏజెన్సీకి డబ్బులు చెల్లిస్తే అబ్రాడ్ వెళ్లవచ్చని నమ్మబలికినట్లు తెలిపారు. తన అల్లుళ్లకు ఉద్యోగం వస్తుందనే ఆశతో సలీం చూపించిన కన్సల్టెన్సీ వారి ఖాతాకు తన సతీమణి పేరుతో ఎస్‌బిఐ బ్యాంక్ నుండి దఫాల వారీగా గబుదాబీ కమర్షియల్ బ్యాంక్ ఖాతా నెంబర్ఏఇ310030000499477208001కు ఇద్దరికి చొప్పున ఆరు లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆరు నెలలైనా ఉద్యోగం ఇవ్వకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అడుగగా తనకు ఇవ్వలేదు, కన్సల్టెన్సీ వారిని అడగండి అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. కన్సల్టెన్సీ వారిని అడుగగా తమకేం సంబంధం లేదని, సలీంను అడగాలని చెప్పినట్లు తెలిపారు. ఇటీవలనే సలీమ్ ఖమ్మంవచ్చాడని, తాము నిలదీయగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమను మోసం చేసిన సలీమ్‌తో పాటు అతని తండ్రి ఇమామ్‌పై చర్యలు తీసుకుని తమ డబ్బుల్ని తమకు ఇప్పించాలని వేడుకున్నాడు. లేకుంటే తనకు చావే గతి అని, తాను వడ్డీకి అప్పుతెచ్చి డబ్బులు ఇచ్చినట్లు వాపోయాడు. ఈ సమావేశంలో సోందుమియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అయోధ్య రామయ్యా.. ఏమిటీ అపచారం !

అందరి బంధువయ్యా...అయోధ్య రామయ్యా అంటూ పాడుకునే హిందువులకు అయోధ్య అన్నా, రాముడన్నా విడదీయరాని బంధం ఉంది. ఎవరికి వారు అయోధ్య రాముడు తమవాడని భావిస్తారు. అందుకే అయోధ్య ఆలయ నిర్మాణం కోసం ఏళ్లుగా ఎదురు చూశారు. కోట్ల రూపాయలు ఆలయం కోసం విరాళంగా ఇచ్చారు. ఇంతటి పవిత్ర కార్యక్రమం జరిగి, ఆలయ నిర్మాణం పూర్తయిన తరవాత ఇప్పుడు నిధుల దారిమళ్లింపు గోల అందరినీ కలచి వేస్తోంది. నిజంగానే ఇది ఘోరమైన అపచారంగానే భావించాలి. రాముడిని నమ్మి భక్తులు భక్తితో సమర్పించిన కానుకలను కాజేస్తే ఎలా? రాముడి తిరిగొచ్చాడంటూ.. దేశవ్యాప్తంగా జరిగిన సంబరాలను అప్పుడే మరచిపోలేదు.అయోధ్య రామాలయానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకల నిర్వహణలో భారీ అక్రమాలు జరిగినట్లు వెల్లడయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం విరాళాల సొమ్ము చోరీకి గురైనట్లు బలమైన ఆధారాలను కనుగొంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను త్వరలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిట్ సమర్పించనుంది. కొన్ని రోజులుగా అయోధ్యలో సిట్ బృందం ముమ్మరంగా విచారణ జరిపింది. ఆలయ హుండీల నుంచి సేకరించిన నగదును లెక్కించే సమయంలో సీసీటీవీ ఫుటేజ్‌పై చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. కొన్ని కీలకమైన సీసీటీవీ దృశ్యాలను కావాలనే డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు సమర్పించిన బంగారం, వెండి, వజ్రాభరణాల ను నకిలీ వాటితో మార్చేసారనే ఆరోపణలపై సిట్ లోతుగా విచారించింది. నిర్లక్ష్యంతో పాటు దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే దిశగా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.అయోధ్య రామాలయానికి రోజూ పెరుగు తున్న భక్తుల తాకిడి చూసి.. పులకిస్తున్న మనసులు ఇంకా పూర్తిగా తేరుకోలేదు. ఇంతలోనే మహాపచారం జరిగిపోయిందన్న వార్త కలవరపెడుతోంది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్న విరాళాలు, కానుకలు మాయమయ్యా యన్న ఆరోపణలు అయోధ్యలో కలకలం రేపాయి. మొదట్లో ఇవి ఉట్టి ఆరోపణలే అని భావించిన వారు కూడా..తర్వాత సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించడంతో అంతా దిగ్భ్రమకు గురయ్యారు. చివరకు సిట్ ప్రాథమిక విచారణలోఅడుగుడగునా నిర్లక్ష్యం నిజమేనని బయటపడటం.. సీసీ టీవీ ఫుటేజ్‌లో మార్పులు.. అన్నీ కలిసి రామభక్తుల మనోభావాల్ని తీవ్రంగా దెబ్బతీశాయినే చెప్పాలి. ఎంతో భక్తితో, నమ్మకంతో, విశ్వాసంతో రాముడి ఆలయానికి ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఇచ్చిన విరాళాలు కొందరు స్వార్థపరుల చేతిలోకి వెళ్లిపోయాయని, ఆలయ వ్యవహారాలు చూసే ట్రస్టే.. కంచే చేను మేసిన చందంగా వ్యవహరి స్తోందని తెలిసి.. భక్తులు నిర్ఘాంతపోతున్నారు. దీనిపై పెద్దగా ప్రచారం రాకుండా చూస్తున్న తీరు ఇంకా కలచివేస్తోంది. ఐదు వందల సంవత్సరాల తర్వాత రామాలయం కొలువుదీరిందని ఓవైపు భక్తులో సంతోషపడుతుంటే.. మరోవైపు ఆలయంలో జరిగిన నిధుల గోల్‌మాల్ వ్యవహారం హిందువుల మనోభావా లను దెబ్బతీసే వ్యవహారంగానే చూడాలి. మొదట్లో నిధులు దారిమళ్లాయనే ఆరోపణలు వచ్చినప్పుడు.. వాటిని రాజకీయ ప్రేరేపితంగా కొట్టిపారేసే ప్రయత్నం జరిగింది. కానీ భక్తుల నుంచి అభ్యంతరాలు రావడంతో.. యూపీ సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. సిట్ దర్యాప్తులో అన్నీ తెలుస్తాయని, కొంచెం ఓపిక పట్టాలని ఆయన చేసిన విజ్ఞప్తిని బట్టి తెలుసుకోవచ్చు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే..వచ్చేయేడు యూపి ఎన్నికలకు ముందు జరిగిన ఈ వ్యవహారం యోగా ప్రభుత్వానికి మచ్చలాంటిదే. మరోవైపు రాముడి పేరు చెప్పి.. పెద్ద మొత్తంలో సొమ్ము స్వాహా చేశారని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. వచ్చే ఏడాది యూపీ ఎన్నికల తరుణంలో..రామాలయంలో నిధుల గోల్‌మాల్ వ్యవహారం..సంచలనం సృష్టిస్తోంది. ఈ భారీ అక్రమాలకు సంబంధించి సిట్ ఇప్పటివరకు ట్రస్ట్ అధికారులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులతో సహా దాదాపు 150 మందిని ప్రశ్నించింది. ట్రస్ట్ కార్యనిర్వాహకుడు అనిల్ మిశ్రా, కన్‌స్ట్రక్షన్ ఎయిడ్ గోపాల్ రావు పాత్రలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా ప్రస్తుతం నిఘా నీడలో ఉన్నారు. లెక్కింపు పక్రియలో పాల్గొన్న ఎస్‌బీఐ, టీసీఎస్‌లకు చెందిన ఆరుగురు ఉద్యోగుల ను కూడా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తిన్ను యాదవ్ అనే వ్యక్తితో పాటు కొందరు బ్యాంక్ సిబ్బందిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉంది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించే నగదు, బంగారం, వెండి, ఇతర ఖరీదైన విరాళాలు అక్రమార్కుల భోజ్యం అయినట్టు దర్యాప్తు సంస్థ గుర్తించింది. ముఖ్యంగా ఇంత ప్రతిష్టాత్మకమైన పెద్ద ఆలయ నిర్వహణలో ముఖ్య విభాగాలు నిర్వహించే అధికారులు, ఉద్యోగులకు జవాబుదారీతనం లేకపోవడం, వారిపై పర్యవేక్షణ, నిఘా లోపించడం, సీసీటీవీ ఫుటేజీలు అదృశ్యం కావడం దర్యాప్తు సంస్థను ఆశ్చర్యపరిచింది.ట్రస్ట్‌కు చెందిన కీలక అధికారులు దర్యాప్తు పూర్తయ్యే వరకు అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఆదేశించింది. ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం కాశీ విశ్వనాథ్ ఆలయం తరహాలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణను పెంచాలని సిట్ సూచించనుంది. అలాగే విరాళాల లెక్కింపునకు బ్యాంకులు కేవలం రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే నియమించాలని, క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహించాలని నివేదికలో సిఫార్సు చేయనున్నట్లు చెబుతున్నారు.




అయోధ్య విరాళాలపై ఏర్పడిన వివాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ స్పందించారు. ప్రజలు 15 రోజులు ఆగాలని కోరారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులు ఎవరైనా, ఎంతటివారైనా వదిలిపెట్టబోమంటూ హామీనిచ్చారు. మొత్తంగా రాముడి పేరు చెప్పి నిర్వాహకులే టోపీ పెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చగా మారింది.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. యువత భవిష్యత్తును కాపాడాలి

## అవగాహనతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం: టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్

మహబూబ్‌నగర్, జూన్ 25 (అక్షర కలం ):



మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టేస్తుందని టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ వొకేషనల్ బాలుర కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి మళ్లించాలని సూచించారు.మాదకద్రవ్యాల అలవాటు ఆరోగ్య సమస్యలతో పాటు నేరప్రవృత్తికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.

## మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం.. వ్యసన రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

**నషా ముక్త్ భారత్ అభియాన్‌లో జిల్లా ఎస్పీ డి. జానకి పిలుపు**

**అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో విద్యార్థులు, యువత భారీగా పాల్గొనిక**

మహబూబ్‌నగర్, జూన్ 25.( అక్షర కలం ):



యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టే మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ పట్టణంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాదకద్రవ్యాల నిర్మూలనపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై సంతకం చేసి కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. తర్వాత జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు సాగిన ర్యాలీలో విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తుకూ తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యసనాల బారిన పడిన యువత తమ లక్ష్యాలను కోల్పోయి జీవితాన్ని నాశనం చేసుకునే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు, యువత చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల వర్గం, రోజువారీ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద అంశాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే వ్యసన రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా, డీఎల్‌ఎస్‌ఏ బృందం సభ్యులు, జిల్లా అదనపు విద్యాశాఖ అధికారి, వర్ణిక ఎన్‌జీవో ప్రతినిధులు, జిల్లా అధికారులు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అజాజుద్దీన్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సర్ లో పూర్తి వివరాలు నమోదు చేయాలి.....

**- ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ కార్యక్రమంలో (ఎస్ఐఆర్-2026) పూర్తి వివరాలు సేకరించాలి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

మెదక్/ కొల్చారం జూన్ 25(అక్షర కలం):-




నర్సాపూర్ మున్సిపాలిటీ , నర్సాపూర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆర్డీవో తాహాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేయడం జరిగిందన్నారు.ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగానిర్వహించాలని తెలిపారు ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలని, చిరునామా మార్పులు, పేరు సవరణలు, ఇతర వివరాల నవీకరణ కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేటి నుంచి బూత్ లెవల్ అధికారులు బి ఎల్ వో లు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, ప్రజలుసరైన వివరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్, బిఎల్వోలు, సర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికీ ప్రతీక మొహర్రం పండుగ

## నేడు 10వ మొహర్రం

మందమర్రి, జూన్ 25 అక్షర కలం:



ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ అయిన మొహర్రం వాస్తవానికి ఇస్లాం నెల. ఈ నెలలో పదవ రోజుకు ఎంతో ప్రాముఖ్యత కలదు. ఈరోజు మహమ్మద్ ప్రవక్త మనవడైన హాజరత్ ఇమామ్ హుస్సేన్ ఇస్లాం మత సంరక్షణ కొరకు శత్రువుల చేతిలో వీర మరణం పొందిన రోజు, హిందూ, ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కలిసి మెలసి జరుపుకునే పండుగలలో మొహర్రం ఒకటి. హిందూ, ముస్లింలు భేషజాలు లేకుండా అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఇమామ్ హస్సేన్, ఇమామ్ హుస్సేన్ లను కొలుస్తూ మొహర్రం జరుపుకోవడం విశేషం. పది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ సందర్భంగా ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, మహమ్మద్ ప్రవక్త ప్రబోధాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో మొహర్రం ను నిర్వహించుకుంటారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున హసేన్, హుస్సేన్ లకు గుర్తుగా ప్రతిమలను (పంజా) నిలిపి షర్బత్, మలిదాలతో వారిని కొలిచి, వారి ప్రతిమలను అందంగా ముస్తాబు చేసి, వాడవాడలో ఊరేగిస్తూ, సంతాపం వ్యక్తం చేయడం ఆనవాయితీగా వస్తుంది.


**నేడు మొహర్రం పర్వదిన నేపథ్యంలో ప్రత్యేక కథనం...**

వాస్తవంగా మొహర్రం అనేది పండుగ పేరు కాదు, ఇస్లాం క్యాలెండర్ తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు. మొహర్రం నెల పదవ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని ముస్లీం మత గురువులు చెబుతుంటారు. మొహర్రం నెల 10వ రోజు మహమ్మద్ ప్రవక్త కుమార్తె, అల్లుడు బీబీ ఫాతిమా-హజ్రత్ మౌలాలీ ల కుమారుడు మహమ్మద్ హుస్సేన్ శత్రువుల చేతిలో వీరమరణం పొందాడని, ఆయన త్యాగానికి ప్రతీకగా ఇస్లాం క్యాలెండర్ లోని మొదటి నెల మొదటి పది రోజులను సంతాప దినాలుగా నిర్వహించడం జరుగుతుందని ఇస్లాం మత పెద్దల కథనం. వారి కథనం ప్రకారం ఇరాక్ లోని కర్బలా అను ప్రాంతంలో మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ కు యాజీద్ తెగతో జరిగిన యుద్ధంలో దొంగ దెబ్బతో ఆయన ప్రాణాలను బలిగొంటారు. ఆయనతో పాటు సుమారు 72 మంది మహమ్మద్ ప్రపక్త వంశానికి చెందిన వారు ఆ యుద్ధంలో అమరులవుతారు. ఇస్లాం మతానికికి భంగం వాటిల్లకుండా పోరాడుతున్న ఇమామ్ హుస్సేన్ ను మోసంతో, దొంగ దెబ్బ తీసి హత మార్చడాన్ని జీర్ణించుకోలేని ప్రజలు తమ గుండెలపై చేతులతో బాదుకుంటూ, బిగ్గరగా ఏడుస్తూ, నిప్పులపై నడిచి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అప్పటినుండి ప్రారంభమైన సంప్రదాయం ఇప్పటి వరకు అలానే కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా మరోవైపు ముస్లీంలు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన వారి మృతికి సంతాపంగా అరబ్ వాసులు మొహర్రం నెల 9,10 రోజుల్లో అసుర ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ సాంప్రదాయం సైతం నేటికీ కొనసాగుతుంది. మొహర్రం నెలలోని ఈ ఉపవాస దీక్షను పాటించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ సంతాప దినాలలో ముస్లీంలు తమ ఇళ్లల్లో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరు. ఇస్లాం మత సంరక్షించేందుకు, వ్యాప్తి చేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ మరణానికి సంతాపం తెలుపుతూ, హిందూ, ముస్లీంలు పవిత్ర మొహర్రం పండుగ నిర్వహిస్తారు. ముస్లీంలతో పాటు హిందువులు సైతం అధిక సంఖ్యలో మొహర్రం వేడుకలు నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా పీరీలకు దట్టీలు కుడుకలు, షర్బతులు, మలీదా ముద్దలు, మేకలు, మిఠాయిలతో భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. నేడు పదవ మొహర్రం నేపథ్యంలో భక్తులు సవార్లు (పీరీలు) దర్శించేందుకు, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తుల సౌకర్యార్థం, ప్రభుత్వ అధికారులు, పీర్ల గుండాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!?

లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణమాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌ఛల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేడని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.





# వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించాల్సింది

మైదానంలో గొడవకు దిగిన టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందని మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. ఓ మ్యాచ్ ఆడినవ్వకుండా పక్కన పెట్టి అతనికి గుణపాఠం చెప్పాల్సిందని అభిప్రాయపడ్డాడు.ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక-ఏతో ఉత్కంఠగా జరిగిన గత మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. సూపర్ ఓవర్ అనంతరం ఎగతాళి చేసిన శ్రీలంక ఆటగాడిని వైభవ్ సూర్యవంశీ నెట్టేయడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించిన సంజయ్ మంజ్రేకర్.. అఫ్గానిస్థాన్-ఏతో జరిగిన మ్యాచ్‌కు వైభవ్ సూర్యవంశీని పక్కన పెట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్


స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు.



# పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు

కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం

టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'పెద్ది' విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది.



# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి - టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్



అక్షరకల నల్గొండ

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్టిఎఫ్ఐ ) దేశవ్యాప్త పిలుపులో భాగంగా, టీఎస్‌యూటీఎఫ్ (టిఎస్ యుటిఎఫ్ ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అశాస్త్రీయంగా ఉన్న 'నెప్ 2020' విద్యావిధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేతను ఆపి అవసరమైన చోట నూతన పాఠశాలలను తెరవాలని కోరారు. విద్యాహక్కు చట్టానికి సవరణ చేసి, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఒకవేళ పరీక్ష నిర్వహిస్తే సర్వీస్ ఉపాధ్యాయులకు వెయిటేజ్ ఇస్తూ, ఆఫ్లైన్ విధానంలో వారు బోధించే సబ్జెక్టులోనే పరీక్ష పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఉద్యోగులందరికీ జూన్ చివరి నాటికి హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ కేవలం విద్యార్థుల అవసరాల మేరకే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ?అనంతరం, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని (మెమోరండం) జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ కు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, నల్ల నరసింహ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జి. అరుణ, కోశాధికారి వద్య రాజు, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, యాదగిరి, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - కౌన్సెలింగ్ థెరపిస్ట్ అలివేలు



అక్షరకలం దేవరకొండ:

విద్యార్థినులు డిగ్రీ స్థాయి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ కౌన్సెలింగ్ థెరపిస్ట్, జువాలజీ జూనియర్ లెక్చరర్ బి. అలివేలు పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో "కెరీర్ కౌన్సెలింగ్ – మహిళా సాధికారత" అనే అంశంపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బి. అలివేలు మాట్లాడుతూ, మారుతున్న ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, విద్య ద్వారానే ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, నిరాశను వీడి ధైర్యంగా ముందడుగు వేయడానికి కౌన్సెలింగ్ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేధింపులు, మరియు ఇతర సమస్యలను చట్టపరంగా, మానసిక స్థైర్యంతో ఎలా ఎదుర్కోవాలో విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. విద్యతోనే మహిళల విలువ పెరుగుతుంది: ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ మాట్లాడుతూ, గిరిజన ప్రాంత విద్యార్థినులలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి మార్గదర్శక శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మహిళల సామాజిక విలువ పెరగాలంటే వారు ఉన్నత విద్యావంతులై, ఆర్థిక స్వాలంబన సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థినులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# ఈ నెల 28న నల్గొండకు సీఎం రేవంత్ రెడ్డి

## ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం

## ఎన్జీ కళాశాల మైదానంలో బహిరంగ సభ

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ఈ నెల 28 న నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్. జి కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ పట్టణం లోని ఎన్జీ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక, గ్యాలరీలు, వాహన పార్కింగ్, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సభా ప్రాంగణం చుట్టూ బలమైన బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఇరువైపులా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కళాకారుల కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ మొత్తాన్ని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. మైదానంలో ఎక్కడా ఎత్తుపల్లాలు లేకుండా సమానంగా మొరం వేసి లెవలింగ్ చేయాలని, వర్షం వచ్చినా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని చెప్పారు. గ్రౌండ్ మొత్తాన్ని రోలింగ్ చేసి తీర్చిదిద్దాలని, పరిసర ప్రాంతాల్లో గుంతలు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రసంగించే ప్రధాన వేదికను ఎత్తుగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నల్గొండలో జూలై 1 నుండి 7 వరకు తాపీ కార్మికుల 'పని బంద్'



అక్షరకలం నల్గొండ

నల్గొండ పట్టణంలో తాపీ మేస్త్రీల స్క్వేయర్ ఫీటు రేట్లు, కూలి రేట్ల పెంపుదల కోసం జూలై 1 నుండి 07 వరకు 'పని బంద్' నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. గురువారం రామగిరి భవనిర్మాణ కార్మిక అడ్డాపై తాపీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నా ప్రస్తుత కూలీ రేట్లు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల భవన నిర్మాణ కార్మికులు నష్టపోతున్నారని, 50 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.9,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.?ధరల పెరుగుదలకు అనుగుణంగా నూతన రేట్లను నిర్ణయించుకునేందుకు, రాజకీయాలకు అతీతంగా తాపీ కార్మికులందరూ సంఘటితమై ఈ 7 రోజుల 'పని బంద్'ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిల్డర్లు, ఇంజనీర్ల సలహాలతో కొత్త రేట్లు ఖరారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంబిరెడ్డి, మల్లయ్య, సహదేవులు, రవి పాల్గొన్నారు.

# ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటు హక్కు

## ఓటరు జాబితా సవరణకు ప్రజలు సహకరించాలి

## కలెక్టర్ చంద్రశేఖర్

## నల్గొండ రహమత్ నగర్‌లో ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

## నెలాఖరు వరకు కొనసాగనున్న ఎన్యూమరేషన్ ప్రక్రియ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ( సర్ ) భాగంగా ఇంటింటికి వచ్చే బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. గురువారం నుండి ప్రారంభమైన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ( సర్ )లో భాగంగా ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రహమత్ నగర్ లో బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. రహమత్ నగర్ లో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి సందర్శన కార్యక్రమంలో ఇంటింటి యజమానులతో, అలాగే బీఎల్ఓ లతో మాట్లాడారు. ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నారని? ఎంతమంది ఓటర్లు ఉన్నారని? అడిగారు. అంతేకాక బిఎల్ఓ యాప్ అప్డేట్



చేసుకున్నారా అని బిఎల్ఓ ను ప్రశ్నించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 25 నుండి వచ్చే నెల 24 వరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఎన్యూమరేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బిఎల్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇస్తారని , ఇందులో పూర్తి వివరాలను నమోదు చేసి అవసరమైన డాక్యుమెంట్లను జతపరచి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. 2022 లో నిర్వహించిన సవరణ కార్యక్రమం ఆధారంగా తీసుకొని మ్యాపింగ్ చేయడం జరిగిందని, మ్యాపింగ్ కాని వారి వివరాలు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 86% ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు.సర్ కార్యక్రమం పై ఇది వరకే అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. తాసిల్దారులు, ఏఈఆర్వోలు, బి ఎల్ ఓ బి ఎల్ ఓ సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ,అలాగే ప్రజాప్రతినిధులకు కూడా సమావేశాలు నిర్వహించామని, బిఎల్ఓ, బిఎల్ఏ లు కూడా ఇల్లు తిరిగి ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, ఎవరైనా మ్యాపింగ్ సమయంలో అందుబాటులో లేకుంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లయితే అలాంటి వారిని కూడా నమోదు చేయడం జరుగుతుందని, అందువల్ల ఓటర్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తాత్కాలికంగా ఇతర ప్రాంతాలలో నివాసం ఉన్నవారు నివాసం ఉండే చోట ఓటును నమోదు చేయడం జరుగుతుందన్నారు. 2002 జాబితాలో పేరు ఉండి ప్రస్తుత జాబితాలో పేరు ఉన్నట్లయితే అలాంటి వారు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, అయితే వారి పిల్లలు, అలాగే గతంలో పేర్లు ఉండి ప్రస్తుతం లిస్టులో లేని వారు మాత్రం ఎన్నికల సంఘం పేర్కొన్న 12 రకాల ధ్రువపత్రాలలో ఏదో ఒకటి ఆధారంగా సమర్పించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటారు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరశురాం, కార్పొరేటర్ అమీనా ఫరీద్, తదితరులు ఉన్నారు.



# ఈ నెల 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

## అధికారులకు మంత్రి పొంగులేటి గారి ఆదేశం

అక్షర కలం/ భద్రాద్రి, కొత్తగూడెం :

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు ఈ నెల 27వ తేదీన శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిగారు ప్రకటించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, భద్రాచలం ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆగమశాస్త్ర నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రాచలం ఆలయ వైభవం, ఆధ్యాత్మికతకు ఎటువంటి భంగం కలగకుండా, సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా రాతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. రాబోయే రెండు వందల సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండకు 'ప్రగతి' హారం

## పైలాన్ ఆవిష్కరణ..
## ప్రగతి గర్జన
## నల్గొండలో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటన
## 28న జిల్లాకు రానున్న సీఎం
## హెలిప్యాడ్‌ల ఏర్పాటు, రూట్ మ్యాప్, భద్రతపై కలెక్టరేట్‌లో కలెక్టర్, ఎస్పీల సుదీర్ఘ సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈనెల 28న నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 28 న 13006 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హ్యాం రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి రానున్నారని, ముందుగా నల్గొండ జిల్లా, కనగల్ మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నిర్మించిన హ్యాం రోడ్ల పైలాన్ ను ఆవిష్కరిస్తారని, అనంతరం నల్గొండ ఎన్జి కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అక్కడే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు చేపట్టే కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని, ముఖ్యంగా కనగల్ హెలిపాడ్ తో పాటు, నల్గొండ జిల్లా కేంద్రంలో డిటిసిలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని, బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యులకందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వాన పత్రికను పంపించాలని ,పాసులు, ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఆర్టీసీ ద్వారా బస్సుల ఏర్పాటు, స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలు బహిరంగ సభకు చేరుకునేందుకు ఏర్పాట్లతో పాటు, వాహన పార్కింగ్, రూట్లు, డయాస్ ఏర్పాటు చేయాలని, కళాజత బృందాన్ని ,వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే బహిరంగ సభ నిర్వహించే ఎన్జీ కళాశాలమైనదానంతో పాటు, కనగల్ వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని, పార్కింగ్ అన్నింటిని ముందే సిద్ధం చేయాలని అన్నారు . కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్యులు, డ్యూటీలో ఉండే అధికారులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరథ్ చంద్రపవర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ముందే పాసులు తీసుకోవాలని, పార్కింగ్, స్టేజి, సీటింగ్ వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల భవిష్యత్ కార్యాచరణ ---మాల మహానాడు




అక్షరకలం నల్గొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘ కార్యాలయంలో జరిగింది. మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తొల్లపల్లి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలకు జరుగుతున్న అన్యాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాలలకు ఒక్క ఉద్యోగం కూడా రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పేలా మాలలను చైతన్యపరుస్తామని ఆయన స్పష్టం చేశారు. మాలల హక్కుల సాధనకై భవిష్యత్ కార్యాచరణను ఈ నెల 29న మిర్యాలగూడలో జరిగే ఈసీ మీటింగ్‌లో అధికారికంగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ?ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మచ్చల అనిల్/అనేహస్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్షులు మర్రి జోజ, కుమార్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పెరుమాళ్ల దనమ్మ, రాష్ట్ర కమిటీ మెంబర్ సప్పిడి సావిత్రి, మిర్యాలగూడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వనపట్ల శోభ, కటితోటి ప్రవీణ్, రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినయ్, కొడారి గుండ్ల నాగరాజు, పల్లె వీరయ్య, సామా నగేష్, కోటి నాగేంద్ర, నాతవరపు సుహాసిని, మాడుగులపల్లి మండల అధ్యక్షులు జక్క నాగరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి



అక్షర కలం : చిట్యాల

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకుడు కొరివి వెంకన్న పిలుపునిచ్చారు. చిట్యాల పురపాలిక పరిధిలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల అధ్యక్షతన పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొరివి వెంకన్న నగదు బహుమతులు అందజేశారు. ?నగదు బహుమతులు అందుకున్న వారిలో ప్రథమ స్థానం గండవరం సంకీర్తన ద్వితీయ స్థానం లో ఎండి. షాహిన్ తృతీయ స్థానంలో మంద శ్రీవాణి ఉన్నారు విద్యార్థుల బాధ్యతను మరింత పెంచాయని కొరివి వెంకన్న పేర్కొనగా, బహుమతి మొత్తాన్ని వృథా చేయకుండా పుస్తకాల కొనుగోలుకు, జ్ఞానాన్ని పెంచే పనులకు ఉపయోగించాలని ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల హితవు పలికారు. దాత కొరివి వెంకన్నను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ?ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు బూరుగు కృష్ణయ్య, పాలాది రమేష్‌లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శేఖర్ గౌడ్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ

### --- రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

అక్షరకలం నల్లగొండ



తెలంగాణ ఉద్యమకారుడు, ఐబీసీ ఛానల్ రిపోర్టర్ పాలకూరి శేఖర్ గౌడ్ ఇటీవల ఆకస్మికంగా మరణించిన సంగతి తెలిసిందే. పాలకూరి శేఖర్ గౌడ్ కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించి మూడు లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం శేఖర్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశానుసారం పార్టీ తరపున బాధిత కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ముఖ్య మంత్రి, కెటిఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కి జర్నలిస్టు లు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐబీసీ ఛానల్ మేనేజింగ్ డైరక్టర్ ఏచూరి భాస్కర్, అన్నెపర్తి సర్పంచ్ మేకల పల్లవి అరవింద్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి, రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, బోనగిరి దేవేందర్, కార్పొరేటర్ లు దొడ్డి రమేష్, మారగోని భవాని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, మృతుడు శేఖర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షరకలం, చండూరు



చండూరు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చండూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నార్కట్‌పల్లి

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం నార్కట్‌పల్లి పరిధిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రత్యేక అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం కేవలం ఒక వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలను, మొత్తం సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులంతా కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ ?నో టు డ్రగ్ – ఎస్ టూ లైఫ్ అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సులో మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్, నార్కట్‌పల్లి సీఐ సురేష్, ఎస్సై విష్ణు మూర్తి పాటు యూనివర్సిటీ విద్యార్థులు, వర్సిటీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## అసత్ షరీఫ్ ను అభినందించిన ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి

అక్షర కలం, చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని జేఈఈ, ఎంట్రన్స్లో సెషన్ వన్ లో 96 పర్సంటేజ్, జేఈఈ,మెయిన్స్ సెషన్ టూ లో 98 పర్సంటే, జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఓబిసి ర్యాంక్ 2707 సాధించి, ఐఐటి హైదరాబాదులో సీటును సాధించాడు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నయీమ్ షరీఫ్ కుమారులు ఎండి. అసత్ షరీఫ్ ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, విద్యలు ఉత్తమ ఫలితాలు సాధించిన అసత్ షరీఫ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,పలువురు నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## పెండ్లి సందడి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు,

అక్షర కలం/ కామేపల్లి:



కామేపల్లి మండలం పండితాపురంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర నేతలు పి సోమయ్య, బి వెంకట్, పోతినేని సుదర్శన్ నున్న నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, (కొండబోయిన నాగేశ్వరరావు, ఉమా)ద్వితీయ పుత్రుడు రాకేష్ నూతన దంపతుల వివాహానికి హాజరై వధూవరులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మండల నాయకులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ,మెరుగు రమణ, కే నరేందర్, వజ్జ రామారావు, కురసం సత్యనారాయణ, రేగళ్ల మంగయ్య, కేశగాని రామ్మూర్తి, చాగంటి చిన్న,కురసం శ్రీను, పండగ కొండయ్య, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు గృహపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అక్షరకలం,చండూరు

చండూరు మండలంలో గల వివిధ గ్రామాలలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై, ఇల్లు కట్టుకోలేని వారి స్థానాలు అదే గ్రామాలకు చెందిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు గృహపత్రాలను గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో గల 8 గ్రామాలలో 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఉడతలపల్లి సర్పంచ్ కావలి శివాని సురేష్ , కావలి ఆంజనేయులు, కడారి లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జూన్ 25 (అక్షర కలం)

మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకుంటూ విద్యా ప్రమాణాల పై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్, పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమీకృత మండల కార్యాలయ సముదాయంన్నీ క్షేత్రస్థా యిలో సందర్శించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి

అక్షర కలం సిద్దిపేట జూన్ 25:

గురువారం జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయ సముదాయంన్నీ జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముందుగా సమీకృత మండల కార్యాలయ సముదాయంన్నీ ప్రారంభించిన తర్వాత మొదటి సారి విచ్చేసినందుకు తహసీల్దార్ నిర్మల మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. భవన సముదాయం లోపల కలియ తిరిగారు. తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, వీసీ హాల్, మీటింగ్ హాల్ గదులను పరిశీలిస్తూ సిబ్బంది అందరూ సౌకర్యంగా పనిచేసుకునే అన్ని సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని తగు సూచనలు చేశారు. ఐఓసి మిగత కార్యాలయాలను కేటాయించిన వారు సైతం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో ా×= ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే భూభారతి పెండింగ్ అప్లికేషన్లో సైతం త్వరగా డిస్పోజల్ చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు. అంతకుముందు జగదేవ్ పూర్ మండల కేంద్రం పరిధిలోని 41 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి తరచూ మాటర్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ ఈడబ్ల్యుఐడిసి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నిర్మల, టి జి ఐ ఐ సి, ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



## డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో యువత భాగస్వాములు కావాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జూన్ 25 (అక్షర కలం)

యువత సమాజం నుంచి మంచి విలువలను మాత్రమే నేర్చుకోవాలని, చెడు వ్యసనాలు మరియు మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని జగిత్యాల పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక విలువలను మరియు దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ అనే మూడు సూత్రాలను పాటించాలని సూచించారు. కొంతమంది యువకులు ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి లేదా తప్పుడు ప్రచారాలకు ఆకర్షితులై డ్రగ్స్ వైపు మొగ్గు చూపుతున్నారని, అలాంటి నిర్ణయాలు జీవితాన్ని చీకటిలోకి నెట్టివేస్తాయని హెచ్చరించారు. "డ్రగ్స్‌లో మొదటి అడుగు సరదాగా ప్రారంభమవుతుంది.. చివరి అడుగు జీవితాన్ని నాశనం చేస్తుంది" అని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యాపారులు యువతనే లక్ష్యంగా చేసుకుని "ఒక్కసారి ప్రయత్నించు.. ఏం కాదు" లేదా "ఇది ఫ్యాషన్" అంటూ మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తులు మరియు అలవాట్లకు దూరంగా ఉండాలని



సూచించారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినా, వారు ఎంత సన్నిహితులైనా ధైర్యంగా "చీూ" చెప్పాలని, ఆ ఒక్క నిర్ణయం జీవితాన్ని పెద్ద ప్రమాదం నుంచి కాపాడుతుందని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించిందని, డ్రగ్స్ విక్రయాలు, రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి "డ్రగ్స్‌కు నో చెప్పండి – – జీవితానికి ఎస్ చెప్పండి" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్, కరుణాకర్, ఎస్.ఐ లు మల్లేశం, కుమారస్వామి, సదకర్, సుప్రియా మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు సర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సర్ పేరుతో బీజేపీ ఓట్ చోరీకి పాల్పడుతున్నది

ఓట్ చోరీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కేంద్రంలో అధికారం ఉందని మోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి

సిద్ధిపేట 9వ వార్డు పట్టణంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు అందజేత

సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

అక్షర కలం సిద్ధిపేట జూన్ 25:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట పట్టణంలో ప్రతి ఓటరు సర్ ను సద్వినియోగం చేసుకోవాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని 9వ వార్డులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్యుమరేషన్ పత్రాలను బీఎల్వోతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే బీఎల్వో లకు సరైన సమాచారం ఇవ్వకుంటే ఓటు గల్లంతే అయితేనేమి అని అన్నారు. ప్రతి ఓటరు



పత్రాలను మొత్తం చదివి పత్రాలలో మీ సమాచారాన్ని నింపి మళ్లీ బీఎల్వో కు అప్పగించాలి అని అన్నారు. సర్ కార్యక్రమం పూర్తి అయ్యే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పత్రాలు అందిస్తూ అవగాహన కల్పించాం అని అన్నారు. సర్ ను అడ్డంపెట్టుకుని బిజెపి కేంద్రంలో రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని చూస్తుంది అని అన్నారు. దేశంలో సర్ పేరుతో బీజేపీ ఓట్ చోరీకి పాల్పడుతున్నది అని ఆరోపించారు. అధికారం ఉంది అని దేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిన ఓటు హక్కును బలహీనపరిచేలా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారు అని అన్నారు. దినిని మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని ప్రజాస్వామ్యాన్ని మోదీ ఖూని చేశారు అని అన్నారు. వాస్తవానికి సర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాలతో ఎంతో మంది పేదలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదముంది అని ఆయన అన్నారు. దేశంలో బీజేపీ వ్యతిరేక పార్టీలను అధికారంలోకి రాకుండా సర్ అనే ప్రక్రియ పేరుతో బీజేపీ కుట్రలు చేస్తుంది అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి అని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు సహకరించాలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా మైనార్టీ చైర్మన్ రాశాద్, అసెంబ్లీ యువజన అధ్యక్షులు వహాబ్, యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటిన్సివ్ రివిజన్ స్ ఐ ర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

ప్రజలకు ఎన్యూమరేషన్ ఫామ్ నింపే ప్రక్రియ లో ప్రజలకు సహకరించాలి

కార్యక్రమం లో ప్రజలు పాల్గొనేల పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

నెటి నుండి ప్రారంభం అయ్యే కార్యక్రమం పై పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే

హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట జూన్ 25:

సిద్దిపేట నియోజకవర్గం అన్నింటిలో ఆదర్శం గా నిలిచామని అదే స్థాయి లో ా×= కార్యక్రమం లో ముందు ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుఅన్నారు. సిద్దిపేట క్యాంప్



కార్యాలయం పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు స్పెషల్ ఇంటిన్సివ్ రివిజన్ ా×= కార్యక్రమం రాష్ట్రం లో ఇప్పటి వరకు ఫ్యామిలీ మ్యాపింగ్ పూర్తి అయిందని, నెటి నుండి డూర్ టూ డూర్ వెల్లి ఓటు నమోదు చేసే కార్యక్రమం జరుగుతుందని సిద్దిపేట నియోజకవర్గం లో ఇప్పటి వరకు 70% అయిందని, టౌన్ లో 69 % అయిందని, రూరల్ మండలాల లో 90% పూర్తి అయిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ముఖ్యం గా బూత్ లెవల్ ఏజెంట్స్ క్రియాశీలంగా పని చేయాలని చెప్పారు. స్పెషల్ ఇంటిన్సివ్ రివిజన్ (ా×= ) కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్ ఐ ర్ కార్యక్రమం లో ప్రజలు పాల్గొనేల పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని .ప్రజలకు ఎన్యూమరేషన్ ఫామ్ నింపే ప్రక్రియ లో ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని చెప్పారు. బూత్ లెవల్ ఏజెంట్స్ ప్రతి ఓటరుని కాలవాలి. ప్రతి గడపను తట్టాలని చెప్పారు ..బూత్ లెవల్ ఎజెంట్స్ బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఈ ప్రక్రియ రెండు నెలల పాటు ఉంటుందని 18సంవత్సరాలు నిండిన వారు ఓటు ఎన్రోల్మెంట్ చేసుకొనే విధంగా అవగాహన కలిపించాలని అక్టోబర్ 1 తేదీ వరకు ఫైనల్ ఓటర్ జాబితా వస్తుందని అప్పటిలోగా డబుల్ ఓట్లు లేకుండా, మార్పులు చేర్పులు చేసే విధంగా ఎప్పటికప్పుడు చూడలన్నారు.. ఈ కార్యక్రమం పై క్యాంప్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కలెక్టర్ కార్యాలయం లో ాఅతీ పై సందేహాల నివృత్తి చేసేందుకు లిఖిత అనే ప్రభుత్వ అధికారిని నియమించారని చెప్పారు.. బూత్ లెవల్ ఏజెంట్స్ క్రియాశీలంగా పాల్గొని అంగన్ వాడి, ఆర్ పి లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 25:

ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేటలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ



పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955